## ఏర్గట్ల కేజీబీవీలో అడ్మిషన్ ప్రారంభం

### ఎస్ ఓ సుంకరి సంధ్య



బతుకమ్మ,ఏర్గట్ల; మండల కేంద్రంలో గల కేజీబీవీ బాలికల పాఠశాలలో అడ్మిషన్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేజీబీవీ ఎస్ ఓ సుంకరి సంధ్య తెలిపారు. ఆరవ తరగతిలో 25 మంది బాలిక``లు,ఏడవ తరగతిలో 15 మంది బాలికలకు అవకాశం ఉన్నట్లు కేజీబీ వీ ఎస్ఓ సంధ్య తెలిపారు. పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే బాలికలు తమ యొక్క బోనఫైడ్,ఆధార్ కార్డ్ జిరాక్స్ ఒక ఫోటో తీసుకొని ఏర్గట్ల కేజీబీవీలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## పిల్లల భవిష్యత్తు లక్ష్యంగా ఆపరేషన్ ముస్కాన్..




రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : చదువుకు, భద్రతకు దూరమై జీవనం సాగిస్తున్న చిన్నారుల సంక్షేమం, భవిష్యత్ లక్ష్యంగా ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైంది. మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో బాలల సంరక్షణ అధికారులు బస్టాండ్లలో, స్వీట్ హోమ్, ఇటుక బట్టీలు, హోటళ్లు, దుకాణాలు, మెకానిక్ షాపులు, నిర్మాణ స్థలాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దుకాణ యజమానులతో మాట్లాడుతూ.. బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, ఒకవేళ బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే యజమానులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో సునీత, శంకర్, బాబు, తుకారాం, నరేందర్ రాజు తదితరులు ఉన్నారు.

## బాధితులకు మొబైల్ ఫోన్ అప్పగింత




రుద్రూర్, బతుకమ్మ : మొబైల్ ఫోన్ పోగొట్టుకుని రుద్రూర్ మండల పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ కనుగొని మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై మనోజ్ కుమార్ చేతుల మీదుగా బాధితులకు తమ మొబైల్ ఫోన్ లను తిరిగి అప్పగించారు. దింతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జంగంపల్లిలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



భిక్కనూర్, బతుకమ్మ : భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహప్రవేశం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు.గృహ యజమానులను పట్టువస్త్రాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతుందని పేర్కొన్నారు పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, డీసీసీ కార్యదర్శి రాజబాబుగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జీవన్, ఉప సర్పంచ్ ప్రకాష్,మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమత సత్యం ఆలయ కమిటీ డైరెక్టర్ కార్తీక్ నరసింహులు,రామస్వామి, బాలన్న, బాబు, ఆనంద్, రవి,అనిల్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి






### కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లాలో ఎక్కడ కూడా మాతా శిశు మరణాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సంకల్ప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీల నమోదు, రక్తహీనత, హైరిస్క్ గర్భిణీ స్త్రీల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు. గర్భం దాల్చిన ప్రతి ఒకరు ఆస్పత్రిలో తమ పేరు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వారికి గర్భం దాల్చిన నాటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్య తలెత్తకుండా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రసవాల సందర్భంగా మరణాల సంఖ్యను తగ్గించేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ ప్రసవాలు సంఖ్య పెరిగేలా ఎప్పటికప్పుడు ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ మాతా శిశు సంరక్షణ సేవలు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రసవానంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యేకించి హై రిస్క్ కేసుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, క్రమం తప్పకుండా వారికి ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రి ద్వారా మంచి సేవలు అందిస్తున్నారని, హై రిస్క్ కేసులను జీజీహెచ్ కు రెఫర్ చేయాలని అన్నారు. యుక్త వయసు రాకుండానే చిన్న వయసులో వివాహాలు చేయడం, మేనరికపు వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు.

ఇదిలాఉండగా, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)లో భాగంగా ప్రతి ఒక్కరూ ఈ నెల 24వ తేదీ లోపు ఎన్యూమరేషన్ ఫారంలు బీ.ఎల్.ఓ లకు అందించాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. లేనిపక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. ఇదివరకు ఎస్ఐఆర్ అమలైన పశ్చిమ బెంగాల్ లో ఎన్యూమరేషన్ ఫారంలు అందించని పలువురి పాస్ పోర్టులు సైతం రెన్యూవల్ కాలేకపోయాయని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలు నింపి గడువు లోపు బీఎల్ఓ లకు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాన్సువాడలో పోలీసుల స్పెషల్ డ్రైవ్



### నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్

### నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు

### పట్టణ సీఐ తుల శ్రీధర్

బాన్సువాడ, బతుకమ్మ : ట్రాఫిక్ చలానాల నుంచి తప్పించుకోవడానికి, చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడేందుకు నకిలీ నెంబర్ ప్లేట్లతో వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా పట్టణ సీఐ తుల శ్రీధర్ ఆదేశాలతో పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టరు. నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై సంచరిస్తున్న వాహనాలను గుర్తించి, ఆయా వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి తనిఖీ చేశారు.వాహనాలకు నిబంధనలకు అనుగుణంగా నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయించడంతో పాటు, వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ , డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్



సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు.తనిఖీల అనంతరం సరైన నెంబర్ ప్లేట్లు అమర్చిన, చెల్లుబాటు అయ్యే అన్ని డాక్యుమెంట్లు కలిగిన వాహనాలను మాత్రమే విడుదల చేసారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ తుల శ్రీధర్ మాట్లాడుతూ బాన్సువాడ పట్టణ ప్రజలందరూ తమ వాహనాలకు తప్పనిసరిగా నిబంధనలకు అనుగుణమైన నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని, వాహనాలకు సంబంధించిన అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.


### మెగ్యానాయక్ తాండలో

## ఘనంగా గిరిజనుల శీతల పండగ

ఇందల్వాయి,బతుకమ్మ : ఇందల్వాయి మండల కేం ద్రంలో ని మేఘన తండా గ్రామంలో గిరిజనులు శీతల పండగని ఘనంగా నిర్వహించారు అనంతరం నృత్యాలతో ఊరేగింపుగా తరలివెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. గ్రా మంలో వర్షాలు సమృద్ధిగా గురించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలకు అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండేలా దీవించాలని కోరామని తెలిపారు. ప్రతి సంవ త్సరం జరుపుకునే శీతాల పండుగను ఎంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తాండ పెద్ద మనుషులు గ్రామస్తులు తెలిపారు. మేఘన ఏప్తాండ సర్పంచ్ కాట్రావత్ మోతిలాల్, ఉప సర్పంచ్ సోమ్లా నాయక్,తాండ పెద్ద మనుషులు భాబ్యా నాయక్ ,సదర్ నాయక్, కారోబాదు నేనే నాయక్ ,రాజు,లలిత,గణేష్, మోహన్, లక్ష్మీ చాంగ్ దరి సింగ్ మాజీ ఎంపీపీ పూర్య నాయక్ సిసి ఉదయ్,సర్దార్ నాయక్,కిషన్ నాయక్ సర్దార్ సింగ్ నాయక్,గంగాధర్,రవీందర్,గిరిజన మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు



## డీఎస్పీ భీం రెడ్డికి 14రోజుల రిమాండ్




వెబ్‌డెస్క్, బతుకమ్మ: వందల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించినకేసులో పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంకిరెడ్డిభీంరెడ్డి కి ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ నెల 1న రాష్ట్రంతో పాటుకర్నాటకలలో ఏకకాలంలో డీఎస్పీ భీంరెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడనిఅవినీతి నిరోధక శాఖ దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో దాదాపు 200 కోట్లకుపైగా ఆస్తులు గుర్తించారు. డీఎస్పీ స్థాయి అధికారి వద్ద వందల కోట్ల ఆస్తులుబహిర్గతం కావడం అందరికీ షాక్ కొట్టినట్లయింది. అదే రోజు భీమ్ రెడ్డిని అరెస్టు చేసిన్యాయస్థానం ముందు హాజరుపరుచాలి. కానీ భీంరెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలోచేరారు. దానితో భీంరెడ్డి



కోలుకున్న తరువాత సోమవారం రాత్రి ఎసిబి అరెస్టు చేసింది.సంకిరెడ్డి భీమ్ రెడ్డిని అరెస్టు చేయకపోవడంపై ఎసిబి పై విమర్శలు వచ్చాయి. కేవలంపోలీస్ శాఖ కావడం, ఒత్తిళ్ల వల్ల అరెస్టు చేయలేదని అపవాదును ఎసిబి మూటగట్టుకుంది..